




# కరపత్రం

SINCE 2014

ఆదివారం డిసెంబర్ 1 2024 | సంపుటి :0 | సంచిక : 53 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం..

## సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర పోస్టు

●సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు చేశారు. నేడు రైతుపండగ ముగింపు సభ కోసం మహబూబ్‌నగర్ రానున్నట్లు చెప్పారు.

హైదరాబాద్: "ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు.. పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు పోలింగ్ బూత్‌కు వెళ్లి "మార్పు" కోసం ఓటేశాడు. ఆ ఓటు అభయహస్తమై రైతన్న చరిత్రను తిరగరాసింది. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ.. రూ.7,625 కోట్ల రైతు భరోసా.. ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్.. రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్..

2లో



## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



●తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితుల య్యారు.

●ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం.

2లో

## తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలి

●అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు.

●చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు.



2లో

## రాష్ట్రంలో అత్యుత్తమ ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చాం : శ్రీధర్‌బాబు



● బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో టీహబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు.

2లో

బలహీనవర్గాల పారిశ్రామికవేత్తల కోసం బిక్కి ఏర్పాటు అభినందనీయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## కాంగ్రెస్ ఎన్ని మంచి పనులు చేసినా.. భారాస అబద్ధాలు ప్రచారం చేస్తోంది: టీపీసీసీ చీఫ్



●తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబంతో సహా భారాస నాయకులు ఇష్టం వచ్చినట్లు దోచుకుని నాశనం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

2లో

## విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

●కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్



విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది.

2లో



## కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ .. గురుకుల బాట అనే కార్యక్రమం చేపట్టారని భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గురుకుల బాట అని చెప్పగానే కాంగ్రెస్‌కు భయం పుట్టింది. మంత్రి కొండా సురేఖ శుక్రవారం నాపై ఆరోపణలు చేశారు. నేను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని చెప్పారు. తెలంగాణ ప్రజలు గతంలోనే కొండా సురేఖను తిరస్కరించారు. మహిళలపై ఆమె చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు చెప్పింది. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న నాకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చింది. ఏడేళ్ల సర్వీస్‌ను వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చా. నాపై ఆరోపణలుంటే బయటపెట్టండి. వాటికి ఆధారాలుంటే సీబీఐ విచారణకు ఇవ్వండి" అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

●బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

●ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్

●కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు



ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

2లో

# సంపాదకీయం

## బౌలర్లు మంచి కెప్టెన్లు కాలేరా?

జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో టీమ్ ఇండియా పెర్త్ నగరంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. బౌలర్‌గా, కెప్టెన్‌గా బుమ్రా అపూర్వ ప్రతిభా పాటవాలు ప్రదర్శించారు. చాలా సంవత్సరాల క్రితం అనిల్ కుంబ్లేకు టీమ్ ఇండియా కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని సూచిస్తూ నేను ఒక వ్యాసాన్ని రాశాను. 'ది హిందూ'లో 26 జూలై 1998న 'డు బౌలర్స్ మేక్ గుడ్ కెప్టెన్స్?' అనే శీర్షికతో అది ప్రచురితమయింది. పెర్త్‌లో బుమ్రా బౌలింగ్ నైపుణ్యం, కెప్టెన్సీ సామర్థ్యం చూసిన తరువాత నాకు ఆ వ్యాసం గుర్తుకు వచ్చింది.

ఒక క్రీడాకారుడి అతడెంత ఆరితేరిన ఆటగాడు అయినప్పటికీ– పక్షాన అలా వాదించడమనేది నా స్వభావానికి విరుద్ధం. అయితే బ్యాటర్లు మాత్రమే ఉత్తమోత్తమ కెప్టెన్లు కాగలరని క్రికెట్ జగత్తులో విస్తృతంగా ఉన్న ఒక విశ్వాసాన్ని త్రోసిపుచ్చేందుకే నేను ఆ వ్యాసాన్ని రాశాను. కెప్టెన్ సొంత జట్టు ఫీల్డ్‌లో ఉన్నప్పుడు కెప్టెన్సీకి మరింత ప్రాధాన్యముంటుంది. బౌలర్లు, ఫీల్డర్లను మార్చడంలో బ్యాటర్లు దృష్టిని కేంద్రీకరించి నిష్పాక్షిక నిర్ణయాలు తీసుకోగలరనే అభిప్రాయం సర్వత్రా ఉంది. బౌలర్లు తమ టీమ్‌కు నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు అండర్ బౌలింగ్ లేదా ఓవర్ బౌలింగ్ (సాధారణంగా ఓవర్ బౌలింగ్) చేస్తారని భావించడం కద్దు.

బ్యాటర్–కెప్టెన్ల అనుకూల వాదనలకు చారిత్రక ఆధారాలు సైతం దృఢంగా ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అసాధారణ విజయాలు సాధించిన ప్రశస్త కెప్టెన్లు అందరూ బ్యాటర్లే అన్న వాస్తవాన్ని 1998 నాటి నా వ్యాసంలో నేను అంగీకరించాను. డొనాల్డ్ బ్రాడ్‌మన్, క్లైవ్ లాయడ్ లే కాకుండా లెన్ హట్టన్, ఫ్రాంక్ వర్రెల్, అలెన్ బోర్డర్ (ఆస్సీ స్కిప్పర్‌గా స్టీవ్ వా అనితర సాధ్యంగా ఆడి తన జట్టుకు ఘన విజయాల చరిత్రను సృష్టించక ముందు)లు ఉత్కృష్ట టీమ్ లీడర్స్‌గా జగద్విఖ్యాతులయ్యారు. అయితే బౌలర్లు సైతం టీమ్ లీడర్స్‌గా ఘన చరిత్ర సృష్టించారని నేను వాదించాను. ఆస్ట్రేలియాకు చెందిన రిచియె బెనౌడ్, ఇంగ్లాండ్‌కు చెందిన రే ఇల్లింగ్ వర్త్‌లు తమ తమ టీమ్‌లను చరిత్రాత్మక గెలుపు బాటలలో నడిపించడమే అందుకు ఉదాహరణలు.

సరే, నేను ఆ వ్యాసాన్ని రాసిన కాలంలో టీమ్ ఇండియా కెప్టెన్‌గా అజరుద్దీన్ తన క్రికెట్ జీవితం చివరి దశలో ఉన్నారు. అజరుద్దీన్ నిష్క్రమించిన అనంతరం అనిల్ కుంబ్లే ఆయనకు యోగ్యమైన వారసుడు అవుతారని నేను ఆ వ్యాసంలో వాదించాను. కేవలం క్రికెటింగ్ ప్రతిభ ఉన్నవాడే కాకుండా నిశిత మేధ ఉన్న ఆటగాడు అనిల్ కుంబ్లే అని నేను అభిప్రాయపడ్డాను. రంజీ ట్రోఫీలో కర్ణాటక టీమ్ ప్రశస్త విజయానికి కుంబ్లే కెప్టెన్సీ విశేషంగా దోహదం చేసిందని నేను పేర్కొన్నాను. వికెట్లను పడగొట్టడంలో బెనౌడ్‌కు అలన్ డేవిడ్‌సన్ మరో బౌలర్ సహకారం ఉండేది. ఇల్లింగ్‌వర్త్‌కు జాన్ స్నో, డెరెక్ అండర్ వుడ్ లాంటి బౌలర్లు తోడ్పడేవారు. అనిల్ కుంబ్లే అలాగే జవగల్ శ్రీనాథ్‌పై ఆధారపడవచ్చు. భారత్‌కు ప్రపంచ కప్‌ను సాధించిన టీమ్ ఇండియాకు సారథ్యం వహించింది బౌలర్ కపిల్‌దేవ్ అన్న వాస్తవం అవిస్మరణీయమైనది కాదూ?

పావు శతాబ్దికి పూర్వం ప్రచురితమైన ఆ వ్యాసంలో నేను ఇంకా ఇలా పేర్కొన్నాను: 'బౌలర్లు మంచి కెప్టెన్లు కాలేరన్న అపోహకు కారణమేమిటి? క్రికెట్ క్రీడలో బౌలర్ల హోదాలో క్రింది స్థాయికి చెందినదనే భావనలో భాగమే ఆ అపోహ. క్రికెట్ క్రీడాకారులలో ప్రజాదరణ అధికంగా పొందుతున్నది బ్యాటర్లే. క్రికెట్ అభిమానులకు, క్రికెట్ టోర్నమెంట్స్ వ్యవహారాలకు బాధ్యత వహించే వారికి ఆ వాస్తవం బాగా తెలుసు'. ఇంకా ఇలా రాశాను: 'క్రికెటింగ్‌కు సంబంధించిన ఇతర విషయాలు అన్నీ సమరీతిలో ఉంటే బౌలర్లు సైతం ప్రశస్త కెప్టెన్‌లుగా రాణించగలరు. శ్రీనాథ్ రంగంలో ఉండి, తన బౌలింగ్ ప్రతిభను ఉత్కృష్టంగా కొనసాగిస్తున్నంత వరకు ప్రత్యర్థి పక్షాన్ని పూర్తిగా చిత్తు చేయడం కుంబ్లేకు పెద్ద కష్టసాధ్యమైన పని కాబోదు. సమయం వచ్చినప్పుడు కుంబ్లేకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే విషయాన్ని తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. బౌలర్లు ప్రభావశీల కెప్టెన్లు కాలేరన్న నిరాధార నమ్మకంతో కుంబ్లేకు కెప్టెన్సీని నిరాకరించకూడదు'.నేను క్రికెట్ అభిమానినే కానీ క్రికెట్ వ్యవహారాల నిర్వాహకులను ప్రభావితం చేయగలిగేవాడిని కాను కదా. ఈ కారణంగానే నా ప్రతిపాదన పరిశీలనకు నోచుకోలేకపోయింది. నేను ఆ వ్యాసం రాసి ఏడాది గడవక ముందే అజరుద్దీన్ కెప్టెన్సీ నుంచి నిష్క్రమించారు. ఆయన స్థానంలో సచిన్ టెండూల్కర్ వచ్చారు. సచిన్ గతంలో కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించారు. అయితే ఆ కెపెన్సీలో ఎలాంటి ప్రత్యేకత లేకపోయింది. ఎనిమిది టెస్ట్ మ్యాచ్‌ల అనంతరం సచిన్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో గంగూలీ వచ్చారు. వివిధ భారతీయ నగరాలలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో టీమ్ ఇండియాకు ప్రశస్త విజయాలు సాధించిపెట్టిన చరిత్ర గంగూలీకి ఉన్నది. అయితే ఆయన బ్యాటింగ్ సామర్థ్యం క్షీణముఖం పట్టడంతో కెప్టెన్సీ బాధ్యతను రాహుల్ ద్రావిడ్‌కు అప్పగించారు.అజరుద్దీన్ అన్నిటి కంటే ముందుగా బ్యాటర్. అనితరసాధ్యమైన బ్యాటింగ్ ప్రతిభ ఆయన సొంతం. టీమ్ ఇండియా కెప్టెన్‌గా ఆయన వారసులు ముగ్గురూ–సచిన్, గంగూలీ, ద్రావిడ్– స్కిప్పర్లు. వికెట్లు పడగొట్టడం, మ్యాచ్‌లు గెలుచుకునేందుకు ఆ ముగ్గురూ అనిల్ కుంబ్లేపై ఆధారపడినవారే.అజరుద్దీన్ రిటైర్ అయిన తరువాత కెప్టెన్సీ అవకాశానికి కుంబ్లే 83 టెస్ట్ మ్యాచ్‌ల దాకా వేచి ఉండవలసివచ్చింది. 2007లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియాకు సారథ్యం వహించేందుకు కుంబ్లేకు ప్రప్రథమంగా అవకాశం లభించింది. నిజానికి అంతకు ముందు సంవత్సరాలలోను కుంబ్లేను కెప్టెన్‌గా నియమించి ఉన్నట్టయితే ఆయన ఎటువంటి విజయాలు సాధించి ఉండేవారో కదా? మ్యాచ్‌లు గెలవగలిగే సామర్థ్యంలో సచిన్‌కు లభించిన గౌరవమే కెప్టెన్‌గా కుంబ్లేకూ లభించింది. ఫీల్డ్‌లో గంగూలీ మాదిరిగా కుంబ్లే కూడా దూకుడుగా వ్యవహరించేవారు, ద్రావిడ్ వలే ఆయన కూడా సంపూర్ణంగా టీమ్‌కు కట్టుబడిన ఆటగాడు. నేను, మరికొంత మంది ఆశించినట్టు 1999లోనే కుంబ్లే కెప్టెన్ అయి ఉన్నట్టయితే దాదాపు ఒక దశాబ్ద కాలం పాటు ఆ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉండే అవకాశం ఆయనకు లభించి ఉండేది.

మొత్తం మీద టీమ్ ఇండియా కెప్టెన్‌గా కుంబ్లే స్వల్పకాలం మాత్రమే ఉన్నారు. 2008లో పెర్త్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్ ఆయన కెప్టెన్సీ చరిత్రలో ఒక ఘనమైన రికార్డు. 2024 పెర్త్ టెస్ట్ వలే ఆనాడు కూడా టీమ్ ఇండియా దాదాపు ఓటమి అంచుకు చేరి అనూహ్యంగా విజయం సాధించింది. అంతకు ముందు సిడ్నీలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయింది. అంపైరింగ్‌లో జరిగిన పొరపాట్లు కూడా ఆ సిడ్నీలో ఓటమికి కారణమయ్యాయి. అటువంటి ప్రతికూల పరిస్థితుల్లో అనిల్ కుంబ్లే నైరాశ్యంలో ఉన్న తన జట్టు సభ్యులను ఉత్సాహపరిచి పెర్త్‌లో విజయానికి నడిపించారు. అసాధారణమైన విజయమది.

# టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

మొదటిపేజీ తరువాయి

మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫ్ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

# రాష్ట్రంలో అత్యుత్తమ ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చాం : శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: "మా ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోంది. అత్యుత్తమ ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చాం. విధానాలను ఆచరణలో పెట్టడమే పెద్ద సవాల్. సమ్మిళిత అభివృద్ధి కోసమే మా ప్రభుత్వం కృషి చేస్తోంది. 50 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభాకు అనుగుణంగా కార్యక్రమాలుండాలేనేది ప్రభుత్వ అభిమతం. ఉపాధి కులాలవారీగా అందాలనే ఉద్దేశంతో కులగణన చేస్తున్నాం. ఎన్ని సవాళ్లు వచ్చినా అధిగమిస్తున్నాం. సవరణ అవసరం అయితే చట్టాల మార్పు కోసం కేంద్రం సాయం తీసుకుంటాం. బిక్కి ప్రతిపాదనలకు అనుగుణంగా పారిశ్రామిక విధానాల్లో మార్పులు తీసుకొస్తాం. బ్యాంకుల నుంచి రుణాలు, ప్రభుత్వ శాఖల నుంచి ఎలాంటి సమస్యలు రాకుండా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం. వెనుకబడిన వర్గాల పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తాం. ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లోనూ పరిశ్రమలు విస్తరించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం" అని మంత్రి వివరించారు.

# కాంగ్రెస్ ఎన్ని మంచి పనులు చేసినా.. భారాస అబద్ధాలు ప్రచారం చేస్తోంది: టీపీసీసీ చీఫ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబంతో సహా భారాస నాయకులు ఇష్టం వచ్చినట్లు దోచుకుని నాశనం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా భారాస అబద్ధాలు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. గ్రామాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని, అన్ని రకాల పదవుల్లో నాయకులకు అవకాశం ఇస్తామని తెలిపారు.




అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.
శనివారం గాంధీభవన్‌లో ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశంలో మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. భారాస, భాజపా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రిని చేసేందుకు మనందరం కృషి చేయాలన్నారు. నాగార్జునసాగర్‌లో వారంరోజులపాటు ఆదివాసీ క్యాంపు ఏర్పాటు చేసి వారి అంశాలపై లోతుగా చర్చిస్తామని ఏఐసీసీ నాయకుడు కొప్పుల రాజు తెలిపారు. ఆదివాసీ క్యాంపులో రోజుకు 7, 8 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు.

# మరోసారి పెద్దపులి దాడి.. తీవ్రంగా గాయపడ్డ రైతు

కుమురం భీం జిల్లాలో పులి దాడిలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన మరవక ముందే.. మరో వ్యక్తిపై దాడి చోటు చేసుకుంది.

సిర్పూర్.టి, ఎదులాపురం: కుమురం భీం జిల్లాలో పులి దాడిలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన మరవక ముందే.. మరో వ్యక్తిపై దాడి చోటు చేసుకుంది. పొలంలో పనిచేస్తున్న రైతుపై పులి దాడి చేసింది. స్థానికుల కేకలతో అది పారిపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రైతు సురేశ్‌ను ఆస్పత్రికి తరలించారు. సిర్పూర్.టి మండలం దుబ్బగూడలో ఈ ఘటన చోటు చేసుకుంది. పులి వరుస దాడులతో ఆ ప్రాంతంలోని ప్రజలు భయంతో వణికిపోతున్నారు.

శుక్రవారం కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మి (21) నజ్రుల్‌నగర్ గ్రామ శివారులోని చేనులోకి పత్తి ఏరేందుకు వెళ్లగా పులి దాడి చేసి నోటకరచుకుని వెళ్లింది. ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమె



మృతి చెందిన విషయం తెలిసిందే.

ఈ ఘటనల నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి జాడ కోసం చర్యలను ముమ్మరం చేశారు. డ్రోన్ సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# ఏఈఈ అక్రమాస్తులు రూ.150కోట్లు పైనే .. కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఉదయం 6గంటల నుంచి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నిఖేశ్ బంధువులతో పాటు సన్నిహితుల ఇళ్లలో కలిపి మొత్తం 30 ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నట్టు సమాచారం. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో ఫాంహౌస్‌లతో పాటు భారీగా వ్యవసాయ భూములు, భవనాలు ఉన్నట్టు గుర్తించారు. కేజీల కొద్దీ బంగారం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు గుర్తించిన ఏఈఈ ఆస్తులు మార్కెట్ విలువ



ప్రకారం... దాదాపు రూ.150 కోట్లకుపైనే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

**6 నెలల క్రితమే సస్పెన్షన్..**

ఓ దరఖాస్తు దారుడిని అధికారులు రూ.2.50లక్షలు లంచం అడిగారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో 6 నెలల క్రితం ఏసీబీ సోదాలు జరిగాయి. లంచం తీసుకుంటూ ఈఈ బన్సీలాల్, ఏఈ నిఖేశ్, కార్తిక్ ఏసీబీకి చిక్కారు. ప్రస్తుతం నిఖేశ్ కుమార్ సస్పెన్షన్‌లో ఉన్నారు.

# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

మొదటిపేజీ తరువాయి

ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

మొదటిపేజీ తరువాయి

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

# తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలి

మొదటిపేజీ తరువాయి

అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం..

మొదటిపేజీ తరువాయి

రూ.1433 కోట్ల రైతు బీమా.. రూ.95 కోట్ల పంట నష్ట పరిహారం.. రూ.10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్లు.. ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం. ఇది నంబర్ కాదు.. రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం.ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి రైతు పండగలో పాలు పంచుకోవడానికి ఉమ్మడి పాలమూరుకు వస్తున్నా" అని రేవంత్‌రెడ్డి పోస్టు చేశారు.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్: టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈమేరకు దస్త్రంపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేశారు. డిసెంబర్ 3న ప్రస్తుత చైర్మన్ మహేందర్‌రెడ్డి పదవీ కాలం ముగియనుంది.



# విలేఖరులు రాత గాళ్లా కోత గాళ్లా?

**నకిలీ రాత గాళ్ళ తల రాత మారుస్తాం**
**- మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి**





**కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం**

మొన్న తేదీ: 29 నవంబర్ రోజున జగిత్యాల జిల్లా మున్సిపల్ హెడ్ క్వార్టర్లో మెటుపల్లి కి చెందిన నకిలీ విలేఖరుల వ్యవహారం వెలుగు చూడడం, వారు సాక్ష్యాలతో సహా దొరకడం, నేరం చేస్తూ పట్టడం సంచలన వార్తగా మారింది.ఈ సంఘటన పెద్ద చర్చకు దారితీసింది.విలేఖర్ల పేరుతో బ్లాక్ మెయిలింగ్ లు, పైరవీలు,పంచాయతీలు,ప్రభుత్వ అధికారులను బెదిరించడం,కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టడం,లాండ్ సెటిల్ మెంట్ విషయాల్లో తలదూర్చడం లాంటి ఎన్నో విషయాల్లో విలేఖరుల అరాచకం ఇన్నాళ్ళూ జనం మౌనంగా చూస్తున్నారు.కాని మొన్నటి నకిలీ విలేఖరుల అంశం బహిరంగ చర్చలకు దారితీసింది. హైద్రాబాద్ లో హైడ్రా వల్ల ఎఫ్.టి.ఎల్ అంటే ఏమిటి? బఫర్ జోన్ అంటే ఏమిటి? అనే చర్చ సామాన్యులు తెలుసుకోవడం ఎలాగైతే మొదలయ్యిందో, అలాగే ఇప్పుడు విలేఖరులు అంటే ఎవరు? నకిలీ విలేఖరులు అంటే ఎవరు? అనే చర్చ మొదలయ్యింది.బాధితులైన వారు,కానీ వారు ఎలాగైతే హైడ్రా గురించి మాట్లాడుకున్నారో, అలాగే నకిలీ విలేఖర్ల బాధితులు,బాధితులు కాని వారు కూడా అసలు విలేఖరులు అంటే ఎవరు,వారి వ్యవహారం ఏమిటి? అని చర్చించుకుంటున్నారు.విలేఖరులంటే ప్రభుత్వ అధికారుల లాంటి వారు,పెద్దోళ్ళు, విలేఖరి చెబితే ఏ పనైనా అవుతుంది అని సామాన్యులు భావిస్తారు.తప్పు చేసే వారు తమ తప్పు బయట పడకూడదని విలేఖరులకు చాటుగా ఎంతో కొంత ఇచ్చుకోవడం జరుగుతూ వస్తున్నది.ఈ లొసుగులను బాగా అవగాహన చేసుకున్న కొందరు, పవిత్ర పాత్రికేయ బాధ్యతను పెట్టుబడి లేని లాభాల వ్యాపారంగా మార్చుకున్నారు.అధికారుల వద్దకు నేరుగా పోవడానికి ప్రెస్ అనే గుర్తింపు ఒక అవకాశంగా మారడం వల్ల కొందరు పైరవీకారుల అవతారం ఎత్తారు.చట్టాల లొసుగులను నేర్చుకుని, బ్లాక్ మెయిలింగ్ అవతారం ఎత్తిన వారు చివరికి నేరుగా బెదిరించడం ప్రారంభమయింది.మొన్న మెటుపల్లిలో నకిలీ విలేఖరుల అరెస్టు, రిమాండ్ తో జనం బహిరంగంగా మాట్లాడుకోవడం, విలేకరులను నానా బూతులు తిట్టడం జరుగుతున్నది.అసలు విషయానికి వస్తే మెటుపల్లిలో ఒక వ్యాపారిని పట్టుకొని ఊపిరి మెదప నీయకుండా ఒత్తిడి చేసి రౌడీల మాదిరిగా బెదిరించడం, చట్టాన్ని అమలు చేసే పోలీసుల లాగా వ్యవహరించడం ఒక వింత పరిణామం.ఆ వ్యాపారి తప్పు చేస్తే పోలీసులకు సమాచారమిచ్చి నేరాన్ని ఆపడం పద్ధతి.అలా కాకుండా ఒకరు పోయి ఇద్దరొచ్చి ఆ వ్యాపారిని అటూ ఇటూ తిప్పడం,డబ్బులు ఇవ్వమని డిమాండ్ చెయ్యడం,చివరికి వ్యాపారి ఫోన్ నుండి యు. పి.ఐ ద్వారా దొంగ విలేఖరి అకౌంట్ కు డబ్బులు ట్రాన్స్ ఫర్ చేసుకోవడం క్షమించరాని నేరం.ఊరు పేరు లేని చానళ్ల పేరుతో అమాయకులను బెదిరించి బతికే దొంగ విలేఖరుల సంఖ్య ఒక బెడదగా మారింది.మెటుపల్లికి చెందిన గుండవేని శేఖర్, రామగిరి కార్తీక్ అనే ఇద్దరు విలేఖర్ల అవతార పురుషులను మెటుపల్లి సిఐ శ్రీ నిరంజన్ రెడ్డి గారు అరెస్టు చేయడం ఆహ్వానించదగిన విషయం.సిఐ తో పాటు ఏఎస్సై సత్తయ్య గారు,ఇతర పోలీసులు అభినందనీయులు.పత్రికా విలేఖరులంటే ఒకనాడు గొప్ప గౌరవం ఉండేది. ఆ విషయం ఇప్పుడు గతం గా మారింది.ప్రతి టౌన్ లో వందల సంఖ్యలో విలేఖర్లు తయారయ్యారు. ఏ ఒక్క విలేఖరి మిగతా అందరి పేర్లు తెలియని పరిస్థితి దాపురించింది.అక్రమ వ్యాపారం చేసినా, సక్రమ వ్యాపారం చేసినా ఆ వ్యాపారంలో కొంత విలేఖరులకు ముట్ట జెప్పాల్సిందే.విలేఖర్ల గురించి ఎవరికి చెప్పినా ఏం లాభం అని తృణమో ఫనమో సమర్పించుకుని పని చేసుకు పోవడం ఒక ఆనవాయితీగా మారింది.ప్రతి టౌన్ లో ఒక విలేఖరి,ఒక చోటా నాయకుడు, ఒక న్యాయవాది కలిసి ఒక లాబీగా ఉమ్మడి లాభం కొరకు పనిచేసుకోవడం జరుగుతున్నది.ప్రభుత్వ అధికారుల వద్ద పైరవీలకు ఈ కాంబినేషన్ వెళ్లి పని చక్కబెట్టడం, వచ్చిన దాంట్లో తలా ఇంత పంచుకోవడం జరుగుతున్నది.ప్రజా సమస్యల పట్ల స్పందించి ప్రభుత్వ దృష్టికి తెచ్చి ప్రజోపయోగ వార్తలు రాసే విలేఖరులు ఎప్పుడూ గౌరవనీయులే.అటువంటి విలేఖరులు అందరి మనసుల్లో నిండిపోతారు, ఉండిపోతారు.కాని తోడేళ్ళ మాదిరి పీక్కుతినే నకిలీ విలేకరులను క్షమించేది లేదని మెటుపల్లి సిఐ శ్రీ నిరంజన్ రెడ్డి మీడియా సమక్షంలో ప్రజలకు భరోసా ఇవ్వడం ఒక కొత్త పరిణామం.నకిలీ విలేఖరుల పట్ల పోలీసుల స్పష్టమైన వైఖరి ప్రజలకు ఊరటనిచ్చింది.తప్పులు చేసే వారు కొందరు ఇటువంటి మామూళ్ల సంస్కృతికి కారకులు. తప్పు చేస్తే శిక్షించడానికి చట్టం ఉంది. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం, ఆ రాజ్యాంగం అందించిన చట్టం అందరికీ శిరోధార్యం.ఆ చట్టమే అందరికీ శ్రీరామ రక్ష.ప్రజలు కూడా ఈ నకిలీ విలేఖరులకు బయపడకుండా మెటుపల్లి పోలీసులకు, డిఎస్పీ కి నేరుగా సమాచారం అందించి శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులకు సహరించడం సరైన విధానం

## - రామప్ప టూరిజం కు 73 కోట్ల 47 లక్షల రూపాయలు కేటాయింపు

**- ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలం ఏర్పాటు**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క, ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్**

**హైదారాబాద్ నవంబర్ 30 కరపత్రం**
శనివారం హైదారాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన స్వగృహం లో కలిసి ములుగు నియోజకవర్గం లోకొత్తగా మల్లం పల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు గాను శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆనాడు టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలం గా ప్రకటించడం సంతోషకరమని అదే విధంగా ములుగు నియోజక వర్గం పర్యాటక ప్రాంత అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వానికి యోనోస్కో గుర్తింపు పొందిన రామప్ప కు 73 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అదే విధంగా నిరుపేద కుటుంబాలకు ఐటిడిఎ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేద ప్రజల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అమితమైన ప్రేమ ఉందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ఉన్నారు

## మేడ్చల్ పూడూరులో అగ్ని ప్రమాదం

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్

- పత్తి గోదాంలో భారీగా ఎగిసిన మంటలు
- ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం
- భారీ ప్రమాదం కారణంగా కుప్పకూలిన గోదాం



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నిన్న తేదీ 30 నవంబర్ రోజున సాయంత్రం,మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామంలో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి నిల్వ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.పత్తి గోదాంలో భారీగా మంటలు ఎగిసిపడి చుట్టుపక్కల పొగలు వ్యాపించాయి. ఈ ప్రమాదం కారణంగా కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.ప్రమాదం విషయం తెలియగానే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుంది.ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసింది.భారీ ప్రమాదం కావడంతో గోదాం కుప్పకూలింది.మంటలను గమనించిన కార్మికులు గోదాం నుంచి బయటకు పరుగు తీశారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## గజ్వేల్ లో బిజెపి ఓబీసీ మోర్చా వర్క్ షాప్ విజయవంతం

**- బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం**
**- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్**

**గజ్వేల్ నవంబర్ 30, కరపత్రం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజెపి ఓబీసీ వర్క్ షాప్, సిద్దిపేట జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రగామిగా రూపొందుతుందని బిజెపి సభ్యత్వ నమోదు అన్ని పార్టీలకంటే భిన్నంగా ఉంటుందని అత్యధిక సభ్యత్వనమోదు బిజెపికే దక్కుతుందని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపొందడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని, సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటరమణ, గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, రమేష్ గౌడ్, రవి కురుమ, నాగు ముదిరాజ్, పంజాల అశోక్ గౌడ్, నాయిని సందీప్, అయిల మహేందర్, భాగ్యమ్మ, మమత, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆసిఫాబాద్ జిల్లాలో రైతు పై మరోసారి పెద్దపులి దాడి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్30 కరపత్రం**
కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పులుల దాడులు కొనసాగుతున్నాయి.నిన్న లక్ష్మీ అనే మహిళపై పులి దాడి ఘటన మరువక ముందే ఇవాళ ఉదయం మరో రైతుపై దాడి చేసింది.సిర్పూర్ టౌన్ దుబ్బగూడ వద్ద చేనులో పని చేస్తున్న రౌత్ సురేష్ అనే రైతుపై పులి దాడి చేసింది. దీంతో సురేష్ గట్టిగా కేకలు వేశాడు. గమనించిన తోటి రైతులు అక్కడకు పరుగున రావడంతో పులి అక్కడి నుంచి పరార్ అయ్యింది.సురేష్ పులి దాడి చేయడంతో మెడపై తీవ్ర గాయాలయ్యాయి.స్థానిక ఆసుపత్రికి తరలించి సురేష్‌ను చికిత్స అందించారు.అయితే సురేష్ పరిస్థితి విషమించ డంతో సిర్పూర్ నుంచి కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించారు.కాగా,పులి సంచరిస్తున్న నేపథ్యంలో



అటవీశాఖ అధికారులు అలర్ట్ అయ్యారు.కాగజ్‌నగర్ మండలంలో ఆంక్షలు విధించారు.ఇప్పటికే 15 గ్రామాల్లో 144 సెక్షన్ విధించారు.పులి కదలికలపై నిఘా పెట్టేందుకు ఎక్కడికక్కడ బోనులు, కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈద్గాం,నజ్రుల్ నగర్,సీతానగర్,అనుకాడ, గన్నారం,కదంబ,ఆరెగూడ,బాబునగర్ ప్రాంతాల్లో పులి సంచరి స్తోందని అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో నివసించే ప్రజలు పొలం పనులకు వెళ్లవద్దని హెచ్చరించారు.గత నాలుగేళ్లలో ఇక్కడ పులుల సంఖ్య అనూ హ్యంగా పెరిగిందని అన్నారు.అందుకే ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధి కారులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు.ఈ పులి దాడిలో గత నాలుగేళ్లలో నలుగురిపై దాడి చేయడంతో మృతి చెందారని అన్నారు.దీంతో పొలాలకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నారు.పులుల దాడిలో మరణించిన వారంతా పొలం పనులకు వెళ్లినవారే వుండటం గమనార్హం.

## సివిల్ రైట్స్ కార్యక్రమంలో పాల్గొన్న మేజిస్ట్రేట్ ఎమ్మార్వో

**కరపత్రం జనగాం జిల్లా**
జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నష్కల్ విలేజ్ లో సివిల్ రైట్స్ కార్యక్రమంలో విలేజి సమస్యల కోసం మాట్లాడుతున్న ఆరూరి శ్రీనివాస్ ఈ మీటింగ్ కు అటెండ్ అయిన మండల మెజిస్ట్రేట్ ఎంఆర్ఓ మరియు స్పెషల్ ఆఫీసర్ ఆర్ ఐ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విలేజి గ్రామ కార్యదర్శి స్నేహం మేడం సిల్పూర్ ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రైతులకు సంబంధించిన ఆఫీసర్ ఇలా అన్ని డిపార్ట్మెంట్లో గ్రామస్తులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ పెద్దలు ఫీల్డ్ అసిస్టెంట్లు మున్సిపాలిటీ సిబ్బంది ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విలేజి కి కావలసిన సమస్యల పట్ల ప్రతి ఒక్కటి కుల అంతరాయుల కోసం అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ అసమానతల కోసం కులవ్యక్షత కోసం ఊరిలో జరుగుతున్న అక్రమాల కోసం ప్రతి ఒక్కటి ఆఫీసర్లను అడగడం జరిగింది వాళ్లు కూడా సానుకూలంగా స్పందించి వాటిని పరిష్కరిస్తామని పలు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నలిమెల నాగరాజు కూడా ఈ మీటింగ్ అటెండ్ కావడం జరిగింది మీరు కూడా ప్రతి ఒక్క గ్రామంలో ఆఫీసర్లను అడిగి ఎస్సీ ఎస్టీ లకు కావలసిన సదుపాయాలను తీసుకోవాలని అన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.. లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి అవమానం తప్పదు

:- కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి

**భువనగిరి కరపత్రం–**
బీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భువనగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే లేనిపోని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజల నుండి ఓట్లను దండుకోవడానికి బీఆర్ఎస్ అభివృద్ధి పనులు అంటూ కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ వచ్చిన కొద్ది కాలంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని రంగాల అభివృద్ధికి నిధులు తీసుకువస్తున్నామన్నారు. కాంగ్రెస్



అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బునాది గాని కాలువకు 219 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయించి, గెలిచిన 10 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గానికి తీసుకువచ్చి చిరకాల కోరిక అయిన మూసి ప్రక్షాళన కు ముందడుగు వేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో ముందడుగు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ పాశంశివానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి, నానం కృష్ణ గౌడ్, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు రోజుల్లో 18 మంది చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసిన సత్య సాయి ఆస్పత్రి సేవలను ప్రశంసించిన హరీష్ రావు

**హైదరాబాద్ నవంబర్ 30 కరపత్రం**
సిద్దిపేట కొండపాకలోని సత్యసాయి సంజీవని ఆస్పత్రిని మాజీ మంత్రి హరీష్ రావు గారు సందర్శించారు. ఆరు రోజుల్లో 18 మంది చిన్నారులకు విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఉచిత చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న ఆస్పత్రి సేవలను ప్రశంసించారు.

"సత్యసాయి ఆస్పత్రి సేవలను దేశంలోని 10వేల గ్రామాల్లోని చిన్నారులకే కాకుండా, 18 ఇతర దేశాల్లోని పిల్లలకు కూడా అందుబాటులో ఉన్నాయి. గత 12 ఏళ్లలో 33,600 మందికి పైగా చిన్నారులకు సర్జరీలు నిర్వహించారు. పేద కుటుంబాల ఆవేదనలకు ఈ ఆస్పత్రి ముగింపు పలుకుతున్నది. అత్యాధునిక పరికరాలు, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నది"అని హరీష్ అన్నారు.

చిన్న వయసులోనే తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొని జీవన పోరాటంలో గెలిచిన చిన్నారులను చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

"ప్రభుత్వాలు చేయలేని పనిని సత్యసాయి ట్రస్ట్ ఘనంగా చేసి చూపుతోంది. మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు మన తెలంగాణలోనూ ఇలాంటి ఆస్పత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం. మూడు



లక్షల నుంచి పది లక్షల వరకు ఖర్చయ్యే గుండె ఆపరేషన్లను పేద కుటుంబాలకు ఉచితంగా అందించడం గొప్ప సేవ. ఇక్కడి వైద్యులు, సిబ్బంది సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారు" అన్నారు.

ఈ సందర్భంగా సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ గారిని, మధుసూదన సాయి గారిని హరీష్ రావు హృదయపూర్వకంగా అభినందించారు. "వారిద్దరి నాయకత్వం వల్లే ఇలాంటి గొప్ప సేవా సంస్థలు సమాజానికి లభిస్తున్నాయి. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

"ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పిల్లలు గుండె సమస్యలతో జన్మిస్తుంటే, వారిలో కేవలం 10వేల మందికకి మాత్రమే అవసరమైన చికిత్స లభిస్తోంది. ఈ పరిస్థితుల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలు మరింత విస్తరించి, చిన్నపిల్లల



ప్రాణాలు కాపాడాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు.

ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. " ఈ ఆస్పత్రి గుండె ఆపరేషన్లకే పరిమితం కాకుండా, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో ప్రజలకు సేవ చేస్తోంది. కేవలం ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు సర్జరీలు పూర్తిచేసి, వారికి పునర్జన్మ ప్రసాదించడం గొప్ప విషయం," అని కొనియాడారు.

ఇక్కడి వైద్యులు మనసుతో పని చేస్తూ మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోట్ల రూపాయలు సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ, తమ సేవలను పేద పిల్లల జీవితాలను కాపాడటానికి అంకితమిచ్చిన వైద్యులు నిజమైన దేవదూతలు అని అన్నారు.

# ...సాంఘీక సంక్షేమ శాఖా మంత్రులు లేరు

**డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ....**
**హైదరాబాదు నవంబర్ కరపత్రం**
సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా,సాంఘీక సంక్షేమ శాఖా మంత్రులు లేరనీగురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారు రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది గురుకుల విద్యార్థులు రోడ్డు ఎక్కుతున్నారు ఒకే జిల్లాలో మూడు సార్లు గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు 28మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు కేటీఆర్ గురుకుల బాటకు పిలుపునిచ్చారు గురుకులాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇస్తాము గురుకుల బాట పిలుపుతో కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టింది సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై అవగాహన లేదు మతిస్థిమితం లేని మంత్రులతో నాపై రేవంత్ రెడ్డి మాట్లాడిస్తున్నారు కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరించింది కొండా సురేఖ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ప్రజలు గుర్తించారు కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదు నేను ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకుని ఐపిఎస్ అయ్యాను దేశ రక్షణ కోసం పనిచేశాను ఏడు సంవత్సరాల సర్వీసును వదిలి రాజకీయాల్లోకి వచ్చానుజిపోలీస్ యూనిఫార్మ్ పక్కన పెట్టి గురుకులాలసెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశానుకొండా సురేఖ కుటుంబం గురించి వరంగల్ ప్రజలకు తెలుసుకొండా కుటుంబానికి నళిని ప్రభాత్ వరంగల్‌నడి రోడ్డులో కౌన్సిలింగ్ఇచ్చారుగురుకులాలపై




రేవంత్ రెడ్డికిమంత్రులకు శ్రద్ధ లేదుమంత్రి సీతక్క తన మూలాలు మర్చిపోయిమాట్లాడుతున్నారు కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారుగురుకులాలపై రేవంత్ రెడ్డి కుట్ర చేశారుఆరు నెలల నుండి విద్యార్థులకు కాస్మోటిక్‌చార్జీలు లేవుఫుడ్ పాయిజన్ గురించి కనీస అవగాహన మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లేదుకొండా సురేఖకు నేరచరిత్ర ఉందిమీకు చేతకాకపోతేవిద్యా శాఖను బిఆర్ఎస్ పార్టీకి అప్పగించండి నేను తొమ్మిది సంవత్సరాలు గురుకులాల కార్యదర్శిగా ఉన్నా నా రికార్డుకు సంక్షేమ భవన్ లో భద్రంగా ఉన్నాయిఅధికారం మీ చేతుల్లో ఉందిఎలాంటి విచారణకు అయినా సిద్ధంఏసీబీ మీ చేతుల్లోనే ఉందితప్పు చేశానని తేలితే జైలుకు వెళ్ళడానికి సిద్దంఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నాఆకునూరి మురళీ విద్యా కమీషన్ చైర్మన్ కాకముందు ఒకలా ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారుఆకునూరి మురళీ ఫుడ్ పాయిజన్ పై ఎందుకు మాట్లాడటం లేదు...మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ..రేవంత్ రెడ్డి నయా దేశ్ ముఖ్ గా వ్యవహరిస్తున్నారుకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారురేవంత్ రెడ్డి విద్యా శాఖను,సంక్షేమ శాఖను తన వద్ద పెట్టుకుని నిర్వీర్యం చేస్తున్నారుగురుకులాల్లో ఎస్సి,ఎస్టీ,మైనారిటీ, బీసీవిద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారుకార్పోరేట్ శక్తులతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారురాష్ట్రంలో 800 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారుకేసీఆర్ పై ఉన్న ద్వేషంతో కేసీఆర్ ఆనవాళ్లను చేరిపివేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారుకేసీఆర్ హయాంలో కట్టిన సచివాలయంలో రేవంత్ రెడ్డి ఎట్లా కూర్చుంటున్నారుఅధికారం ఎవరికి శాశ్వతం కాదురేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారుఅధికార మత్తులో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ధ్వంసం అయిందిపిల్లలకు ఏం భోజనం పెడుతున్నారని కాంగ్రెస్ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఅధికారులను అడిగారుమేము రికమండేషన్ చేసినా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సీట్లు ఇచ్చే వారు కాదుమెరిట్ ఆధారంగానేగురుకులాల్లో సీట్లు ఇచ్చారు....బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడుగెల్లు శ్రీనివాస్ యాదవ్ ...రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల బాట కార్యక్రమం చేస్తున్నాంబిఆర్ఎస్ పార్టీపై కోపాన్ని గురుకుల విద్యార్థులపైచూయిస్తున్నారు ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన వారిని మంత్రులు ఎందుకుపరామర్శించలేదు డిసెంబర్ 7వ తేదీ వరకు బిఆర్ఎస్వీ గురుకులాల బాట కార్యక్రమం చేస్తుంది గురుకులాల సమస్యలపై రిపోర్టును కేటీఆర్ కు అందచేస్తాముఅసెంబ్లీ సమావేశాల్లో గురుకులాల సమస్యలపైబిఆర్ఎస్ లేవనెత్తుతుంది

# ,,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి...

**డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు...**
**నియోజకవర్గాల్లో బహిరంగ సభలు...**
**హైదరాబాదు నవంబర్ కరపత్రం**
ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గ నేతలు....
కరీంనగర్ నవంబర్ 30 జన తెలంగాణ, కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. శనివారం రోజున కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన



కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి , కరీంనగర్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో 1000 కోట్లు

**హైదరాబాదు నవంబర్ కరపత్రం**

మోహన్ లాల్ హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకరగుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "1000 కోట్లు. గతంలో "100 కోట్లు"వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం "1000 కోట్లు" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుత ఈ చిత్రం కేరళ లో డబ్బింగ్ జరుపుకుంటుంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ" మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు



చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్ గా నటిస్తుంది. మరో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్ లాల్ కు వాయిస్ ఓవర్ ఇస్తున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్ ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. అని అన్నారు.

మోహన్ లాల్, కావ్య మాధవన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాతీష్ వేగ, డిఓపి: ప్రదీప్ నాయర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాసింశెట్టి వీరబాబు, నిర్మాతలు: కాసుల శ్రీకర్ గుప్తా, కాసుల రామకృష్ణ, దర్శకత్వం: జోషి

## ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ



**ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**
ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు



**హైదరాబాదు నవంబర్ కరపత్రం**
నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

**హైదరాబాదు నవంబర్ కరపత్రం**
ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

**హైదరాబాదు నవంబర్ కరపత్రం**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

